ADUSUMILLI GOPALA KRISHNAIAH AND SUGARCANE GROWERS (AG&SG)

# SIDDHARTHA DEGREE COLLEGE OF ARTS & SCIENCE,

(AUTONOMOUS) VUYYURU

NAAC Accredited at A (Cycle -II) ISO 9001:2015 Certified

The Department of Zoology organized an event **"Blood Grouping"** for all first year students in our college on 30-09-2023 and 03-10-2023.








జనం కోసమే జర్నలిజం

ప్రజాకాంక్ష

సమగ్ర వార్తా దినపత్రిక

## విద్యార్థులు రక్తవర్గములపై అవగాహన పెంచుకోవాలి - ప్రిన్సిపాల్ వి. శ్రీరామ్




ఉయ్యూరు (ప్రజాకాంక్ష - రమేష్) సెప్టెంబర్ 30: విద్యార్థులు రక్త వర్గముల గురించి అవగాహన పెంచుకోని, ప్రమాదములో ఉన్నవారికి వారి యొక్క రక్త వర్గాన్ని బట్టి రక్తదానం చేసి రక్షించవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్. శ్రీహరి అన్నారు. ఉయ్యూరు సానిక ఎ.జి అండ్ ఎస్.జి డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో, డిగ్రీ ప్రథమ సంవత్సరము చదువుచున్న విద్యార్థులకు వారి యొక్క రక్త వర్గములను తెలియజేయుటకు, రెండు రోజులు (శని, సోమ) వారంలలో నిర్వహించు కార్యక్రమంలో భాగంగా ప్రారంభ కార్యక్రమం గాను శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీరామ్, స్పెషల్ ఆఫీసర్ కె. సత్యనారాయణ పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీరామ్ విద్యార్థులను ఉద్దేశించి రక్తవర్గముల యొక్క ఉపయోగములు గురించి, అవి మన అనుదిన జీవితంలో ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి, మన రక్తవర్గము ఏమిటి అని తెలిస్తే ఆలస్యము చేయకుండ రక్త దానము చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చు అని, మానవులలో ఉన్న నాలుగు రక్త వర్గములు అవి ఎ, బి, ఓ, ఎబి రక్తవర్గములు వుంటాయి. ఆర్.హెచ్ కారకముల వలన నాలుగు రక్త వర్గములు తిరిగి ఎనిమిది వర్గములుగా ప్రదర్శిస్తాయి అవి ఆర్.హెచ్ పాజిటివ్, ఆర్.హెచ్. నెగిటివ్ అని వివరించారు. ఈ కార్యక్రమమును నిర్వహించిన జంతుశాస్త్ర విభాగపు అధ్యాపకులు డి.ఎ. కిరణ్మయి, డా. వి సుభాషిణి, కె. పద్మలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ అభినందించినారు.

epaper/prajakanksha.in/dt.01-10-23.

MagiCut

# విద్యార్థులకు రక్తనమూనా పరీక్షలు

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** ప్రతి వ్యక్తి తన రక్త నమూనాను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, క్లిష్ట పరిస్థితుల్లో వాటి అవసరం ఎంతో ప్రధానమని ఉయ్యూరు ఏజీఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, అధ్యాపకులు కిరణ్మయి, డాక్టర్ సుభాషిణి, కె పద్మజ తదితరులు పాల్గొన్నారు.